# జర్నలిస్ట్ వార్త

RNI NO:Title-Code:-TELTEL02102

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...




శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు


WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 299 సోమవారం 25 నవంబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# కేబినెట్ విస్తరణకు

## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి

ఏఐసీసీ అగ్ర నేతలతో సమావేశం


మంత్రివర్గ విస్తరణ, కార్పొరేషన్ పదవుల భర్తీపై చర్చించే అవకాశం



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. సోమవారం సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు ఎంపీలు కూడా హస్తినకు వెళుతున్నట్టు తెలిసింది. త్వరలోనే మంత్రి వర్గ విస్తరణ జరుగుతందనే ఊహాగానాల మధ్య రేవంత్ పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మంత్రివర్గ విస్తరణతో పాటు పెండింగ్‌లో ఉన్న కార్పొరేషన్ పదవుల భర్తీపై కాంగ్రెస్ హైకమాండ్‌తో చర్చించే అవకాశం ఉంది. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవాలకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేతో పాటు అగ్ర నేతలు సోనియా ఇతర ముఖ్య నేతలను కలిసి సీఎం ఆహ్వానించనున్నారు. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు సభకు హాజరుకావాలని రాహుల్ గాంధీని కోరనున్నట్టు తెలుస్తోంది. అలాగే లోక్‌సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా కూతురు వివాహానికి హాజరు కానున్నారు.

# జీవ వైవిధ్య నిర్వహణలో పిచ్చుకల కీలకపాత్ర

- 'మన్ కీ బాత్'లో పిచ్చుకల కనుమరుగుపై ప్రధాని మోదీ ఆవేదన
- 'మన్ కీ బాత్' 116వ ఎపిసోడ్ ప్రసారం
- పట్టణీకరణ కారణంగా పిచ్చుకలు కనుమరుగవుతున్నాయన్న ప్రధాని
- అందుకే వాటి జనాభాను తిరిగి పెంచాల్సిన అవసరం ఉందన్న మోదీ



నవంబర్ 24 (జర్నలిస్ట్ వార్త): 'మన్ కీ బాత్' 116వ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా జీవ వైవిధ్య నిర్వహణలో కీలకపాత్ర పోషించే పిచ్చుకల కనుమరుగుపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణీకరణ కారణంగా పిచ్చుకలు తగ్గిపోయినట్లు పేర్కొన్నారు.
పట్టణీకరణ పెరిగిన కొద్ది పిచ్చుకలు కనుమరుగవుతూ వచ్చాయని, ఇప్పుడు పట్టణాల్లో ఎక్కడా పిచ్చుకలు కనిపించడం లేదని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి వాటి జనాభాను పెంచాల్సిన అవసరం చాలా ఉందని మోదీ గుర్తు చేశారు. చెన్నైలోని కుడుగల్ ట్రస్ట్ పిచ్చుకల జనాభా పెంపు కోసం చేస్తున్న కృషిని ప్రధాని ప్రశంసించారు. ఈ ట్రస్ట్ వారు పిచ్చుకల జనాభా పెంచే ప్రయత్నంలో పాఠశాల పిల్లలను కూడా భాగస్వాములను చేయడం ప్రశంసనీయం అన్నారు. రోజువారీ జీవితంలో పిచ్చుకల ప్రాముఖ్యాన్ని గురించి కుడుగల్ ట్రస్ట్ వారు పిల్లలకు వివరిస్తున్నారని గుర్తు చేశారు.ఇక ఈ తరం పిల్లల్లో చాలా మందికి పిచ్చుకలను ప్రత్యక్షంగా చూసిన అనుభవం లేదన్నారు. కేవలం వీడియోల్లో, ఫొటోల్లో మాత్రమే వాటిని చూపించాల్సి వస్తోందని మోదీ తెలిపారు. అలాంటి పిల్లలు పిచ్చుకలను ప్రత్యక్షంగా చూసే రోజు మళ్లీ రావాలని ఈ సందర్భంగా ప్రధాని ఆకాంక్షించారు.



# ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుదాం: ఎమ్మెల్సీ కవిత

2లో.

# 29న జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్




2లో.

కాంగ్రెస్ కబంధహస్తాల నుండి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకోవాలని మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అని ప్రొఫెసర్ జయశంకర్ చెప్పిన మాటలను కేటీఆర్ గుర్తు చేశారు.

# ధర్మబద్ధమైన విజ్ఞానం కావాలి

- ధర్మంతోనే అస్తిత్వం
- ఏకత్వ భావన అవసరం
- ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్
- కొన్ని శక్తులు అభివృద్ధిని చూసి
- తట్టుకోలేకపోతున్నాయి: కిషన్‌రెడ్డి
- ముగిసిన లోక్‌మంథన్ భాగ్యనగర్



హైదరాబాద్‌నవంబర్ 24 (జర్నలిస్ట్ వార్త): సమాజానికి ధర్మబద్ధమైన విజ్ఞానం ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆరెస్సెస్ సర్‌సంఘచాలక్ మోహన్ భాగవత్ అన్నారు. భారతదేశంలో ధర్మం విజ్ఞానభరితమైందని, మరి విజ్ఞానం ధర్మసమ్మతమా, కాదా అని ఆలోచించాలని సూచించారు. ఆదివారం శిల్పకళా వేదికలో 'లోక్‌మంథన్ భాగ్యనగర్ 2024' ముగింపు కార్యక్రమంలో భాగవత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకం, సృష్టి, ధర్మం సనాతనమని, ఇవి కలిసే నడుస్తాయని, ప్రళయం వరకు ఉంటాయన్నారు. ఇవి కలిసి ఉంటేనే అస్తిత్వం కొనసాగుతుందన్నారు. ఏకత్వ భావన వుంటే అంతా మనదేనన్న భావన వస్తుందని చెప్పారు. మనం ధర్మం పేరుతో చాలా అధర్మాలు చేశామని, స్వార్థం పెరిగిపోయిందని, అందుకే దుర్బలులుగా మారిపోయామన్నారు. మనం సమాజాన్ని మనం సరిచేసే ప్రక్రియ కొనసాగకపోవడం వల్లే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు.

మిగతా 2లో.

# ప్రజలకిచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం



2లో.

తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చారిత్రాత్మకం

వరిపంట సాగులో తెలంగాణ టాప్

అర్హులందరికి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ : పౌరసరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




# వేలంలో కాసుల పంట

## రికార్డు స్థాయిలో ధర పలికిన ఆటగాళ్లు



ఊహించని రీతిలో పలువురిపై భారీ మొత్తాలను వెచ్చించిన ఫ్రాంచైజీలు

కెఎల్ రాహుల్, స్టార్క్‌కు ఈసారి నిరాశే

హైదరాబాద్‌నవంబర్ 24 (జర్నలిస్ట్ వార్త): ఐపిఎల్2025 వేలంలో కాసుల వరద పారింది. స్టార్ బ్యాట్స్‌మన్లు రిషబ్ పంత్, శ్రేయాస్ అయ్యర్ రికార్డు స్థాయిలో ధర పలికారు. జెడ్డా కేంద్రంగా సాగిన వేలం ప్రక్రి యలో రూ.27కోట్లకు రిషబ్‌ను లక్నో సూపర్ జెయింట్స్ దక్కించుకుంది. శ్రేయాస్ అయ్యర్‌ను రూ.26.75కోట్లకు పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేసుకుంది. వెంకటేష్ అయ్యర్‌ను రూ.23.75 కోట్లకుకోల్‌కతా సొంతం చేసుకుంది. ఎడమచేతి వాటం పేసర్ అర్ష్‌దీప్, స్పిన్నర్ యజువేంద్ర చాహల్ వేలంలో సత్తా చాటారు. రూ.18కోట్లకు అర్ష్‌దీప్‌ను పంజాబ్ దక్కించుకోగా..చాహల్‌ను కూడా అంతే ధరకు కొనుగోలు చేసు కుంది. ఈ సారి వేలంలో అత్యంత నిరాశ ఎదురైంది కెఎల్ రాహుల్‌కే. అంచనాలను తారుమారు చేస్తూ రూ.14కోట్లకే ఢిల్లీ అతడ్ని సొంతం చేసుకుంది. ఈసారి రాహుల్‌కు రూ.25కోట్ల వరకు పలకవచ్చునని ఊహాగానాలు వెల్లువెత్తాయి. గత ఏడాది వేలంలో రూ.27కోట్లు పలికిన మిచెల్ స్టార్క్‌ను ఈ సారి ఢిల్లీ రూ.11.75కోట్లకే దక్కించుకో వడం విశేషం. హైదరాబాద్‌కు చెందిన స్టార్ బౌలర్ సిరాజ్‌ను రూ.12.25 కోట్లకు గుజరాత్ సొంత చేసుకుంది. షమీని సన్‌రైజర్స్ రూ.10కోట్లకు దక్కించుకుంది.

మిగతా 2లో.



2లో.

# డోర్ లాక్, వలసలు వారి వివరాలను సేకరించండి

డేటా ఎంట్రీ కీలకమైనది

కలెక్టర్లు, ఉన్నతాధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లో భట్టి విక్రమార్క

# 29న జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ : కేటీఆర్

హైదరాబాద్‌నవంబర్ 24 (జర్నలిస్ట్ వార్త):
కాంగ్రెస్ కబంధహస్తాల నుండి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకోవాలని మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అని ప్రొఫెసర్ జయశంకర్ చెప్పిన మాటలను కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ చరిత్రలో ఉద్యమనేత, మాజీ సీఎం కేసీఆర్‌ది చెరగని ముద్ర అని అన్నారు. . 2009 నవంబర్ 29వ తేదీ.. కేసీఆర్ దీక్షతో తెలంగాణ ఉద్యమం మలుపు తిరిగిందన్నారు. కేసీఆర్ దీక్ష తెలంగాణపై చెరగని ముద్ర వేసిందని గుర్తు చేశారు. నవంబర్ 29వ తేదీన 33 జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా..తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఏప్రిల్ 27, 2001 నాడు గులాబీ జెండాను ఎగరవేసిన నాయకులు కేసీఆర్ అని కేటీఆర్ చెప్పారు. తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పి.. 60 ఏళ్ల తెలంగాణ ఉద్యమ చరిత్ర పై కేసీఆర్ చెరిగిపోని సంతకం చేసిన మహానాయకుడు అని కొనియాడారు.

మహోజ్వల ఉద్యమానికి మలుపు తిప్పిన రోజు2009, నవంబర్ 29న కేసీఆర్ నిరాహార దీక్ష మహోజ్వల ఉద్యమాన్ని మలుపుతిప్పిన రోజు అని కేటీఆర్ చెప్పారు. నవంబర్ 29, 2009 స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినమన్నారు.

మూడు కోట్ల తెంగాణ ప్రజలు ముక్త కంఠంతో మా తెలంగాణ మాకు కావాలని నినదించారు. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ తెచ్చుడో అని తెగువను ప్రదర్శించిన నాయకుడికి అండగా నిలబడ్డారు. అందర్నీ మెప్పించి ఒప్పించి, దేశ రాజకీయ వ్యవస్థను, రాష్ట్రంలో ఉండే రాజకీయ వ్యవస్థను కులమతాలకు అతీతంగా కలిపింది దీక్షా దివస్ అని కేటీఆర్ గుర్తు చేశారు.ఈ నెల 29న 33 జిల్లా పార్టీ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున దీక్షా దివస్ నిర్వహించనున్నట్లు కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ నాయకత్వం.. ఉద్యమంలో కానీ, పరిపాలనలో కానీ చెరగని ముద్ర వేసిందన్నారు. రెండు జాతీయ పార్టీలకు బుద్ది చెప్పే విధంగా కదం తొక్కుతామన్నారు.29న దీక్షా దివస్‌తో పార్టీ శ్రేణులు కదం తొక్కాలని విజ్ఞప్తి చేశారు. అన్ని జిల్లాలకు సీనియర్ నాయకులను ఇంచార్జిలుగా నియమించామని, ఈ నెల 26న ప్రతి జిల్లాలో ముఖ్య నాయకులు కార్యకర్తలతో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తారని తెలిపారు.డిసెంబర్ 9న మేడ్చల్ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణతో దీక్షా దివస్ ముగిస్తామని తెలిపారు. తెలంగాణ తల్లికి ప్రణమిల్లుతూ ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అందరూ పాల్గొంటారని కేటీఆర్ తెలిపారు.

ఈ నెల 29న దీక్షా దివస్ కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తామని, ఇందులో భాగంగా నిమ్స్ హాస్పిటల్ లో అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు కేటీఆర్ తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో నిమ్స్ హాస్పిటల్ పాత్ర కూడా ఎంతో ఘనమైందని, నాడు కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిమ్స్‌కు తరలించడంతో అక్కడ కదన రంగంగా మారిపోయిందని గుర్తు చేశారు. మలిదశ ఉద్యమానికి కేంద్ర బిందువుగా మారిన నిమ్స్ హాస్పిటల్‌లో అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తామని కేటీఆర్ తెలిపారు.

సమైక్య రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ పాలనలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు ఛిద్రమైన పరిస్థితి ఏర్పడిందని, మళ్లీ ఇవాళ ఆ పరిస్థితితులు తిరిగి కనబడుతున్నాయని అన్నారు. అదే నిర్బంధం, అదే అణిచివేత, అవే దుర్భర పరిస్థితులు, ఆందోళనకరమైన పరిస్థితి కనబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో నేడు మళ్లీ రెండు ఢిల్లీ పార్టీ మెడలు వంచాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తిరిగి తెలంగాణలో బతుకు అంధకారమైందని అన్నారు

# ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుదాం: ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్‌నవంబర్ 24 (జర్నలిస్ట్ వార్త):



అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఇంత ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్న ప్రభుత్వం భారతదేశ చరిత్రలో ఎక్కడాలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. బంజారాహిల్స్‌లోని తన నివాసంలో జగిత్యాల నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులతో ఆమె సమావేశమయ్యా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల హామీల అమలును కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ప్రారంభించలేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, వారి అసమర్థతను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని సూచించారు.ప్రతిగ్రామంలో సోషల్ మీడియా, వాట్సా ప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసి కేసీఆర్ హయంలో ఎలాఉంది? ప్రస్తుతం ఎలాఉందనే అంశాలను ప్రజలకు చెప్పాలన్నారు. కాగా, అంతకుముందు యునైటెడ్ పూలే ఫ్రంట్, తెలంగాణ జాగృతి, బీసీ కుల సంఘాల ప్రతినిధులతో కవిత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బీసీ కులగణన కమిషన్‌కు ఇచ్చే నివేదిక, ఇతర అంశాలపై ఆమె చర్చించారు.

# దివ్యాంగుల రిజర్వేషన్‌కు కేంద్రం మార్గదర్శకాలు

హైదరాబాద్‌నవంబర్ 24 (జర్నలిస్ట్ వార్త):
కనీసం 40 శాతం వైకల్యాలు ఉన్న వ్యక్తుల కోసం ఉద్యోగాల గుర్తింపునకు, రిజర్వేషన్ క్రమబద్ధీకరణకు కేంద్రం సమగ్ర మార్గదర్శక సూత్రాలు జారీ చేసింది. అటువంటి ఉద్యోగాలను క్రమానుగతంగా గుర్తించాలని, వాటిని మదింపు వేసేందుకు కమిటీలు ఏర్పాటు చేయాలని కేంద్రం ఆదేశించింది. ఒక ఉద్యోగం వారికి అనువైనదని భావించినట్లయితే, ఆ తదుపరి పదోన్నతులు కూడా దివ్యాంగులకు రిజర్వ్ చేయాలని కూడా మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. 2016 నాటి దివ్యాంగుల హక్కుల (ఆర్‌పిడబ్లుడి) చట్టానికి తగినట్లుగా మార్గదర్శకాలు ఉన్నాయి. 2016 నాటి దివ్యాంగుల హక్కుల చట్టం అమలులో వైరుధ్యాలను ఢిల్లీ హైకోర్టు ఎత్తిచూపి, ఉద్యోగాల గుర్తింపులో అనధికార చర్యలకు కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కెవిఎస్) వంటి సంస్థలను విమర్శించిన తరువాత కేంద్రం ఆ మార్గదర్శకాలను జారీ చేసింది. పిడబ్లుబిడిల కోసం ఉద్యోగాలను స్వతంత్రంగా గుర్తించడం ద్వారా కెవిఎస్ తన అధికారాన్ని ఉల్లంఘించిందని హైకోర్టు ఈ నెలారంభంలో పేర్కొన్నది. వివిధ విభాగాల మధ్య చట్టం పట్ల అవగాహనలో వైరుధ్యాలు ఉన్నాయని హైకోర్టు తెలియజేసింది. ఏకీకృత మార్గదర్శక సూత్రాలు రూపొందించాలని దివ్యాంగుల సాధికారత విభాగాన్ని (డిఇపిడబ్లుడిని) కోర్టు ఆదేశించింది.

# ధర్మబద్ధమైన విజ్ఞానం కావాలి

**(మొదటి పేజి తరువాయి)**
శాస్త్రవేత్తలు ఇప్పటి వరకు కణాలు, జడత్వమని మాట్లాడారని, ఇప్పుడు చైతన్యమని అంటున్నారని భాగవత్ పేర్కొన్నారు. కానీ చైతన్యం అన్న అనుభూతి భారతీయుల వద్ద ఎప్పటి నుంచో ఉందని చెప్పారు. దీన్ని మరిచిపోయామని, ఈ విస్మృతి నుంచి బయటపడాలని సూచించారు. అడవుల్లో ఉండే వనవాసీలు వాటికి ధర్మకర్తలని, వాటిని సంరక్షిస్తారని, ధర్మంగా వ్యవహరిస్తారని కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ మనదేశంలో వనవాసీల పట్ల పురాతనకాలం నుంచీ వివక్ష లేదన్నారు. తమిళనాడులో కొన్ని సుబ్రహ్మణ్యస్వామి క్షేత్రాల్లో వనవాసీలు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారని చెప్పారు. వనవాసీ, గ్రామవాసీ, నగరవాసీ అని అంటున్నా, మన మనసుల్లో మాత్రం భారతీయులమే అన్న భావన ఎప్పటి నుంచో ఉందన్నారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, లోక్‌మంథన్ ఆహ్వాన సంఘం చైర్మన్ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని విశ్వగురుగా నిలిపేందుకు కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశంలో ఆధ్యాత్మికత పెంపొందడంతో పాటు అభివృద్ధిని కొన్ని శక్తులు సహించలేకపోతున్నాయన్నారు. అరాచకం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ చేస్తున్న కృషికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ దేశంలో కుటుంబ వ్యవస్థ కుప్పకూలుతున్న తరుణంలో లోక్‌మంథన్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. 'ధర్మంగా, తాత్వికంగా మనం గెలిచామ'ని మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై భాగవత్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. నిన్న, మొన్న ఎన్నికలు జరిగాయి కదా అని ఆయన చమత్కరిస్తూ ఓటమిని జీర్ణించుకోలేనివారు విమర్శలు చేస్తున్నారని అన్నారు. దేవుడి గురించి తెలిసిన వారు, తెలియని వారు కొంతమంది ఏళ్ల తరబడి పోరాటాలు చేసి అలసిపోయారని వ్యాఖ్యానించారు. 'బయటి నుంచి ప్రశ్నించేవారికి సమాధానం ఇచ్చే ఆట మనకు వద్దు. అలాంటి వారికి మనమెందుకు జవాబివ్వాలి? వారి మైదానానికి వెళ్లి వారి నియమాలకు అనుగుణంగా మనమెందుకు కబడ్డీ ఆడాలి? మన మైదానంలోకి ప్రపంచాన్ని తీసుకురావాలి. ఇదీ మన లక్ష్యం' అని భాగవత్ అన్నారు.హైదరాబాద్ సిటీ: శిల్పారామంలో వైవిధ్యభరితమైన కళా ప్రదర్శనలతో నాలుగు రోజుల పాటు సాగిన లోక్‌మంథన్ ఆదివారం ముగిసింది. చివరిరోజు సంప్రదాయ వేదిక వద్ద తెలుగు రాష్ట్రాల కళారూపాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. యాంపీథియేటర్‌లో వివిధ రాష్ట్రాల కళాకారులు తమ ప్రదర్శనలతో అలరించారు. ఛత్తీసగఢ్ కళాకారులు 75కు పైగా వాయిద్యాలతో దేశభక్తి గీతాలు, జానపద గేయాలను ఆలపించారు.

# సంగారెడ్డి జైలులో లగచర్ల రైతులను విచారించిన ఎన్ హెచ్‌ఆర్ సీ

హైదరాబాద్‌నవంబర్ 24 (జర్నలిస్ట్ వార్త):
ఇటీవల వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో భూసేకరణ సభ హింసాత్మకంగా మారడం తెలిసిందే. రైతులు, గ్రామస్తులు జిల్లా కలెక్టర్ పై దాడి చేశారు. దాంతో రైతులపై పోలీసు కేసులు నమోదు కాగా, అరెస్టయిన రైతులు ప్రస్తుతం సంగారెడ్డి జైలులో ఉన్నారు.
కాగా, ఈ వివాదాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్‌ఆర్ సీ) సుమోటోగా తీసుకుంది. ఈ క్రమంలో, నేడు సంగారెడ్డి జైలులో లగచర్ల రైతులను కలిసిన ఎన్ హెచ్‌ఆర్ సీ ప్రతినిధులు విచారణ జరిపారు. ఈ విచారణ కొద్ది సేపటి కిందట ముగిసింది.
ఎన్ హెచ్‌ఆర్ సీ డిప్యూటీ రిజిస్ట్రార్ ముఖేశ్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులు, వికారాబాద్ జిల్లా అధికారులు ఈ విచారణలో పాలుపంచుకున్నారు. ఈ మధ్యాహ్నం ప్రారంభమైన విచారణ దాదాపు 5 గంటల పాటు సాగింది. లగచర్ల కేసులో పూర్తి విచారణ చేపట్టాలని ఎన్ హెచ్‌ఆర్ సీ నిర్ణయించింది. ఈ విచారణ ఈ నెల 26 వరకు కొనసాగనుంది.

# ఐపిఎల్ వేలంలో కాసుల పంట

**(మొదటి పేజి తరువాయి)**
ఐపిఎల్ వేలంలో భారత యువ ఆటగాడు రిషభ్ పంత్‌పై కాసుల వర్షం కురిసింది. అతను ఐపిఎల్ చరిత్రలోనే అత్యధిక ధర దక్కించుకున్న ఆటగాడిగా నిలిచాడు. లఖ్‌నవూ ఏకంగా రూ.27 కోట్లకు సొంతం చేసుకుంది. పంత్ కోసం లఖ్ నవూ, బెంగళూరు తీవ్రంగా పోటీపడ్డాయి. చివరకు లఖ్‌నవూ రికార్డు ధరకు అతడిని దక్కించుకుంది. టీమిండియా బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కూడా భారీ ధర పలికాడు. శ్రేయస్‌ను పంజాబ్ కింగ్స్ రూ.26.75 కోట్లకు సొంతం చేసుకుంది. ఇక వెంకటేశ్ అయ్యర్‌ను రూ.23.75 కోట్లకు కోల్‌కతా నైట్‌రైడర్స్ కైవసం చేసుకుంది. టీమిండియా పేసర్ అర్షదీప్ సింగ్‌కు పంజాబ్ భారీగా వెచ్చించింది. రూ.18 కోట్లకు అతన్ని దక్కించుకుంది. ఇక కనీస ధర రూ. 2 కోట్లు ఉన్న సౌతాఫ్రికా పేసర్ కగిసో రబాడను రూ.10.75 కోట్లకు గుజరాత్ టైటాన్స్ సొంతం చేసుకోగా, కనీస ధర రూ. 2 కోట్లు ఉన్న ఇంగ్లాండ్ బ్యాటర్ జోస్ బట్లర్‌ను రూ.15.75 కోట్లకు గుజరాత్ టైటాన్స్ సొంతం చేసుకుంది.



**భారీ ధర పలికిన క్రికెటర్లు వీరే..**
లక్నో సూపర్ జెయింట్స్
రిషభ్ పంత్ : రూ. 27 కోట్లు
డేవిడ్ మిల్లర్: రూ.7.5 కోట్లు
మిచెల్ మార్ష్: రూ.3.40 కోట్లు
మార్‌క్రమ్: రూ.2 కోట్లు
నికోలన్ పూరన్: రూ.21 కోట్లు
పంజాబ్ కింగ్స్
శ్రేయస్: రూ.26.75 కోట్లు
అర్ష్‌దీప్ సింగ్: రూ.18 కోట్లు
చాహల్: రూ.18 కోట్లు
మార్కస్ స్టొయినిస్:- రూ.11 కోట్లు
మ్యాక్స్‌వెల్: రూ.4.20 కోట్లు
గుజరాత్ టైటాన్స్
జోస్ బట్లర్: రూ.15.75 కోట్లు
సిరాజ్: రూ.12.25 కోట్లు
కగిసో రబాడ: %-% రూ.10.75 కోట్లు
కగిసో రబాడ: రూ.10.75 కోట్లు
జోస్ బట్లర్: రూ.15.75 కోట్లు
ఢిల్లీ క్యాపిటల్స్
కేఎల్ రాహుల్: రూ.14 కోట్లు
మిచెల్ స్టార్క్: రూ.11.75 కోట్లు
జేక్ ఫ్రేజర్: రూ.9 కోట్లు
హ్యారీ బ్రూక్: రూ.6.25 కోట్లు
సన్‌రైజర్స్ హైదరాబాద్
మహ్మద్ షమి: రూ.10 కోట్లు
హర్షల్ పటేల్: రూ.8కోట్లు
హెన్రిచ్ క్లాసెన్: రూ.23 కోట్లు
చెన్నై సూపర్ కింగ్స్
ఆర్.అశ్విన్: రూ.9.75 కోట్లు
డేవాన్ కాన్వే: రూ.6.25 కోట్లు
రచిన్ రవీంద్రన్: రూ.4 కోట్లు
రాహుల్ త్రిపాఠి: రూ.3.40 కోట్లు
రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు
విరాట్ కోహ్లి: రూ.21 కోట్లు
లివింగ్‌స్టోన్: రూ.8.75 కోట్లు
కోల్‌కతా నైట్‌రైడర్స్

# ప్రజలకిచ్చిన హామీలన్ని నెరవేరుస్తాం

హుజూర్‌నగర్ నవంబర్ 24 (జర్నలిస్ట్ వార్త):
తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చారిత్రాత్మకమని పౌరసరఫరాల, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. డిసెంబర్ 7నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతుందున రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని కౌండిన్య ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన విజయోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూర్యాపేట జిల్లా అభివృద్ధి ప్రగతి నివేదికను వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో కొనసాగిన నిరంకుశ పాలనను ప్రజలు వ్యతిరేకించి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టడంతో ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలైన.. మహిళలందరికీ ఉచితంగా బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్య ఖర్చులకిచ్చే మొత్తాన్ని రూ. 10 లక్షలకు పెంచినట్టు చెప్పారు. అధికారం చేపట్టిన 10నెలల్లోనే 50వేల ఉద్యోగ నియామకాలు, గృహలక్ష్మి పథకం కింద రూ. 500లకు వంట గ్యాస్, 200యూనిట్ల



విద్యుత్‌ను అందిస్తున్నట్టు తెలిపారు.
రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామని, ఇంకా కానీవారికి జనవరి నాటికి పూర్తి చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఇండ్లు లేని నిరుపేదలందిరికీ రూ.ఎ5లక్షలు అందించి ఇంటి నిర్మాణం చేపట్టనున్నామని చెప్పారు. నీటి పారుదల శాఖ ద్వారా కాళేశ్వరం ప్రాజెక్ట్ మరమ్మతులు చేపట్టడంతో పాటు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగుకు నీరందించే లక్ష్యంతో శాఖ పని చేస్తుందన్నారు. నూతన ప్రాజెక్టులు, లిఫ్టుల నిర్మాణంతో పాటు పాత వాటికి మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 158 మెట్రిక్ టన్నుల వరిపంట సాగై దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ నుంచి సన్నరకం వరిపంటకు రూ.500 బోనస్ రైతులకు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో రూ. 300కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన కార్పొరేట్ స్థాయి విద్యను ప్రభుత్వం అందిస్తుందన్నారు. హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించామని, హైదరాబాద్ టూ విజయవాడ వయా హుజూర్‌నగర్ %-% కోదాడ మీదుగా రైల్వేలైన్‌కు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల్లో పసలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక అకాడమీ చైర్మెన్ డా. అలేఖ్య, కోదాడ, తుంగతుర్తి ఎమ్మెల్యేలు ఉత్తమ్ పద్మావతి, మందుల సామేలు, రాష్ట్ర టూరిజమ్ కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి, రాష్ట్ర మార్కెట్ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్నయాదవ్, హుజూర్‌నగర్, కోదాడ, నేరేడుచర్ల మున్సిపల్ చైర్‌పర్సన్లు గెల్లి అర్చనరవి, ప్రమీల, బచ్చలకూరి ప్రకాష్, వైస్‌చైర్మెన్ కోతి సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డోర్ లాక్, వలసలు వారి వివరాలను సేకరించండి

హైదరాబాద్‌నవంబర్ 24 (జర్నలిస్ట్ వార్త):
సమగ్ర కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందనీ, డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమైందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదని అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం ఆయన జార?ండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర కుటుంబ సర్వే వీడియో కాన్ఫరెన్స్‌లో ఉన్నతాధికారులు,కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందన్నారు. ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. కాబట్టి వారికి ఫోన్‌కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను నమోదు చేయాలని సూచించారు. వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పాఠశాల్లో ఆహారం, పరిశుభ్రతపై ప్రధానంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వర్గం ప్రత్యేక దృష్టికి సాధించిందని చెప్పారు. ఈ రకమైన సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేశం, జీహెచ్ఎంసీ కమిషనర్, అన్ని జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# అడెల్లి పోచమ్మ వార్షికోత్సవంలో పాల్గొన్న బలరాం జాదవ్...





బోథ్ / నవంబర్ 24 (జర్నలిస్ట్ వార్త): తలమడుగు మండలం కుచలాపూర్ గ్రామంలో మల్లయ్య దేవునీ అద్వర్యంలో అడెల్లి పోచమ్మ నాలుగవ వార్షికోత్సవ కార్యక్రమానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆదివారం రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ హాజరైనారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరిగే ఈ వార్షికోత్సవానికి వేలాదిమంది తరలివచ్చి అమ్మ ఆశీర్వాదం తీసుకోవడం అనవయితీగా మారిందాన్నారు. మల్లన్న దేవుని ఆశీర్వాదం తీసుకోవడం అందరి అదృష్టంమన్నారు ,పోచమ్మ తల్లి ఆశీర్వాదం అందరిపై ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రతి సంవత్సరం నేను కూడా ఈ వార్షికోత్సవం లో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో వారి తోపాటు భాజపా మండల అధ్యక్షులు స్వామి కార్యదర్శి దేవన్న అశోక్ కైలాస్, కార్యకర్తలు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తల్లాడ లో ఘనంగా అయ్యప్ప స్వామి పడి పూజ...





తల్లాడ/నవంబర్ 24(జర్నలిస్ట్ వార్త): తల్లాడ లో శనివారం రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది.బొడ్డు మల్లయ్య గురు స్వామి 18 సార్లు మాల వేసిన సందర్భంగా 18 వ పడి సందర్భంగా ఆ స్వామి అయ్యప్ప పడి పూజ కార్యక్రమం ని ఏర్పాటు చేశారు. పడి పూజ కి శర్మ గురుస్వామి చే భజన పాటలతో సభ ప్రంగాణం అంతా మారు మోగింది.శబరిమల వెళ్ళలేని వారికి అయ్యప్ప స్వామి అభిషేకం చేసే కార్యక్రమం శబరిమల ఏలా చేస్తారో ఆ విధంగా కన్నుల పండుగ గా తల్లాడ లో అయ్యప్ప కి అభిషేకం చేసి భక్తులకు చూపించడం జరిగింది. పడి పూజ కార్యక్రమం కి ముందుగా అయ్యప్ప స్వామి ని పల్లకిలో ఊరేగింపు గా మహిళాలు కోలాటం తో స్వామి వారికి స్వాగతం పలుకుతూ గ్రామం అంతా తిరిగారు. అర్చకులు మణికంఠ శర్మ అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమం చేయడం, సభ ప్రంగాణం అయ్యప్ప భక్తులతో నిండిపోయింది.అనంతరం 18 వ పడి నిర్వహి%శీ%చిన బొడ్డు. మల్లయ్య గురు స్వామి ని స్వాములు,ఘనంగా సన్మానం చేశారు. తధానంతరం భక్తులకి తీర్ధ ప్రసాదలు,అందజేశారు .ఈ కార్యక్రమం లో గురు స్వాములు ఈలప్రోలు. లాలయ్య, వేమిరెడ్డి. క్రిష్ణ రెడ్డి, పొన్నెం. శ్రీకాంత్, కొమ్మినేని. రామయ్య, భూక్యా. బాలయ్య, బొడ్డు. శ్రీను, సత్యం,బసవయ్య, వెంకట్, దూపాటి.భద్ర రాజు, నరేష్ రాజు, రామక్రిష్ణ,గ్రామ పెద్దలు పెరిక. నాగేశ్వరావు (చిన్నబ్బాయి ), దగ్గుల. శ్రీనివాస రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25 వ తేదీన ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ ఎదుట ధర్నాకార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి...

బోథ్/ నవంబర్ 24(జర్నలిస్ట్ వార్త ):
ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ప్రజలందరికీ విద్య, వైద్యం, ఉపాధి ,ఇళ్లు, భూమి అనే 5 డిమాండ్ల సాధన కోసం ఈ ప్రభుత్వం పై పోరాటం ప్రకటించడం జరిగింది.ఇందులో భాగంగా ఈ నెల 25 వ తేదీన ఉదయం 10 గంటలకు అదిలాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆదివారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. న్యాయమైన ఈ ఐదు డిమాండ్ల సాధన కోసం జిల్లాలోని బీసీ,ఎస్సి, ఎస్టీ లు, మత మైనారిటీలు ,అగ్రకులాల ప్రజాస్వామ్య వాదులు,ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరు హాజరై ధర్నాను విజయవంతం చెయ్యలనీకోరారు.

## వచ్చేనెల 21న ఓయూలో భారీ కృతజ్ఞత సభ

**: పోస్టర్ ఆవిష్కరణలో ఎంపీ చామల, చనగాని దయాకర్**



-హైదరాబాద్
కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా వచ్చే నెల 21న ఉస్మానియా యూనివర్సిటీలో కృతజ్ఞత బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర వెల్లడించారు. ఆదివారం హైదరాబాద్‌లోని చామల నివాసంలో ఓయూ నేతలతో కలిసి ఆయన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చామల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగాల భర్తీ జరిగిందన్నారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు నిరుద్యోగుల గురించి మాట్లాడే నైతికత లేదని చెప్పారు. పదేండ్లు రాష్ట్రాన్ని పాలించినా కేసీఆర్ నిరుద్యోగులను పట్టించుకోలేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా 54000 ఉద్యోగాల భర్తీ చేసినట్టు తెలిపారు. తెలంగాణ యువత కోరుకున్న ప్రజా పాలన వచ్చిందన్నారు. నిరుద్యోగులకు కొత్తగా న్యూఇయర్‌లో మరిన్ని ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో నిరుద్యోగులకు వరంగా మారబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు నూక కిరణ్ యాదవ్, మీడియా కో ఆర్డినేటర్ వచన్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు చేడే మహేందర్, మల్లికార్జున కోట, దనుజరు, ఓయు ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు మెడ శ్రీను, వినరు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ బంగారం తాకట్టు పెట్టి న ముఠా పరారీ....

## డిసిసిబి బ్యాంకు లో నకిలీ బంగారం గుట్టు రట్టు... పారిరారి నిందితులు...

**ఖమ్మం జిల్లాలో ఘటన...**
**తనిఖీ చేయాల్సిన అధికారుల నిర్లక్ష్యం మే కారణమా....?**





ఖమ్మం జిల్లా/నవంబర్ 24(జర్నలిస్ట్ వార్త):
మామిళ్ల గూడెం,పొలేపల్లి, రాజీవ్ గృహకల్ప,లెనిన్ నగర్,ఎదులాపురం,కరుణగిరి,చిన్న తండా,డోక్యా తండా చెందిన వారు నకిలీ బంగారం తాకట్టు పెట్టి రుణాలు పొందినట్లు సమాచారం.అనుమానం వచ్చిన బ్యాంక్ అధికారులు తాకట్టు పెట్టిన వారిని పిలవగానేఫోన్ లు స్విచ్ఛాఫ్ చేసి పారిపోయిన నట్లు సమాచారం. ఐదు బ్యాంకు ల్లో చేతికి ధరించే బ్రేస్ లేట్ లు నకిలీవి పెట్టి నగదుతో ఉడాయించినట్లు ఖమ్మం జిల్లాలో జోరుగా ప్రచారం సాగుతుంది. దింతో బ్యాంక్ అధికారులు పోలీసులు ను ఆశ్రయించనున్న చెపుతున్నారు. గత పదేళ్ల క్రితం ఇదే తరహా మోసంతో30 లక్షలు అక్రమ రుణాలు పొందిన వైనం ఇప్పటికి రికవరీ కానీ కేసులు ఉన్నవి. తాజా ఘటనతో బ్యాంక్ అధికారులు అప్రమత్తం మై ఈ రికవరీ ఎలా చెయ్యాలో అన్నదానిపై ఆలోచనలో పడ్డారు.మూడు నెలలు ఒకసారి తనిఖీ చేయాల్సిన అధికారులు విస్మరించడంతో మోసం జరిగినట్లు తెలుస్తోంది. బ్యాంక్ లను సైతం భూరిడి కొంటించిన వారి దగ్గరనుండి ఎలా రికవరీ చేస్తారో వేచి చూడాలి మరి....

# బోనాల జాతరలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్...







**బోథ్ / నవంబర్ 24 (జర్నలిస్ట్ వార్త):** తలమడుగు మండలంలోని కుచులపూర్ గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల జాతర కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఆదివారం పాల్గొని బోనం ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఏటా ఎంతో ఘనంగా జరిగే బోనాల జాతరకు వచ్చి అమ్మ వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. పోచమ్మ తల్లి దీవెనలు ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం...



ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య

తల్లాడ /నవంబర్ 24(జర్నలిస్ట్ వార్త ):
గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడిన అబ్బయ్య సేవలు మరువలేనివి అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధిలో తన ముద్ర వేశారని అలానే ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి ఆయన అహర్నిషలు కృషి చేశారన్నారు. 2009లో తాను ఖమ్మం నుంచి ఎంపీగా గెలిచిన సమయంలో అబ్బయ్యకు ఇల్లందు నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున టికెట్ ఇప్పించి ఎమ్మెల్యేగా గెలిపించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ గుర్తు చేసుకున్నారు. అబ్బయ్య మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సంతాపం తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## తెలంగాణ ప్రభుత్వం దేశానికి దిక్సూచి మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్‌నవంబర్ 24 (జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ ప్రభుత్వం దేశానికి దిక్సూచిగా పనిచేస్తున్నదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని మన్సూరాబాద్‌లో జరిగిన పెరిక సామాజిక తరగతి కార్తీక వనభోజనాల కార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వన భోజనాలు సామాజిక తరగతుల ఐక్యతకు తోడ్పడతాయన్నారు. ప్రభుత్వం ఇంటింటి సర్వే చేపట్టిందనీ, దీంతో సామాజిక తరగతుల జనాభా తెలుస్తున్నదన్నారు. దీనికి అనుగుణంగా ప్రభుత్వ పథకాలు, ఆయా వృత్తుల అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ఇంత ప్రాముఖ్యత కలిగిన ఆ సర్వేలో కుల పెద్దలు పాల్గొనాలనీ, సర్వే చేసే వారికి సహకరించాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడగానే పెరిక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. రూ. 50 కోట్ల నిధులు కేటాయించామన్నారు. యువత ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకునేందుకు దోహద పడుతుందని తెలిపారు.కుల గణన చేసుకోవటం మూలంగా ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరం అభివృద్ధి చేందేందుకు ఉపయోగపడుతున్నదని చెప్పారు. ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ పెరిక కుల కార్పోరేషన్ సాధన సమితి కోరిక మేరకు పెరిక కులానికి కార్పోరేషన్ ఏర్పాటు చేసి, రూ.50 కోట్లు కేటాయించిన ఘన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఈ అంశం లో అత్యంత ముఖ్య పాత్ర పోషించిన ఆనాటి బీసీ డీక్లరేషన్ కమిటీ చైర్మెన్, ప్రస్తుత బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఫలితమేనన్నారు. ఆయనతో పాటు ఇందుకు కృషి చేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కుల పెద్దలు పాల్గొన్నారు.

## టోర్నమెంట్ కు హాజరు కావాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని ఆహ్వానించి న యువకులు..



**బోథ్ /నవంబర్ 24 (జర్నలిస్ట్ వార్త ):**
నెరడిగొండ మండలంలోని వదూర్ గ్రామంలో ఈనెల 28వ తేదీన ప్రారంభం అయ్యే వైడూర్యపురం కబడ్డీ టౌర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి ఆదివారం వదూర్ గ్రామ యువకులు ఆహ్వాన పత్రికను అందజేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో యువకులు టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులు వున్నారు.

## తల్లాడ లో మహపడిపూజ మహెూసతవం...



తల్లాడ/నవంబర్ 24(జర్నలిస్ట్ వార్త):
తల్లాడ లో మహపడిపూజ మహెూసతవం గురు స్వామి బొడ్డు మల్లయ్య 18వ పడీ సందర్భంగా ఆదివారం గురు స్వామి సాయి మణికంఠ ఆదర్యాం లో పడి పూజ నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమం లో పెరిక నాగేశ్వరరావు, దగ్గుల శ్రీనివాస రెడ్డి,మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి, భూక్యా బాల్లయ, బొడ్డు సత్యం, బొడ్డు శ్రీను, ఎలాలపలూరు లాల్యయా, బొడ్డు మల్లయ్య, గురు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## మా ఇల్లు బఫర్ జోన్‌లో లేదు..

**హైడ్రా కమిషనర్ రంగనాథ్**



హైదరాబాద్‌నవంబర్ 24 (జర్నలిస్ట్ వార్త):
తన ఇల్లు విషయంలో వస్తున్న వార్తలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టత ఇచ్చారు. మధురానగర్‌లో తన ఇల్లు బఫర్ జోన్‌లో ఉందంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదన్నారు. ఈ అంశంపై ఆయన స్పందిస్తూ.. ”సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు. 44 ఏండ్ల క్రితం మా నాన్న నిర్మించిన ఇంట్లోనే ఉంటున్నాం. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. ఒకప్పటి పెద్ద చెరువునే 25 ఏండ్ల క్రితం క ృష్ణకాంత్ పార్కుగా మార్చారు. క ష్ణకాంత్ పార్క్‌కు మా ఇంటికి మధ్య వేలాది ఇండ్లు ఉన్నాయి. చెరువు కట్టకు దిగువన 10 మీటర్లు దాటితే బఫర్ జోన్‌పరిధిలోకి రావు. మా ఇల్లు చెరువు కట్టకు దాదాపు కిలోమీటర్ దూరంలో ఉంది” అని తెలిపారు.

# స్వామి వివేకానందుడి విగ్రహాన్ని పరిశీలించిన విశ్వహిందూ పరిషత్!

**-పూలమాల వేసి నివాళులర్పించిన వీహెచ్ పీ నేతలు..**
**- విగ్రహానికి ఎలాంటి ఆటంకాలు కలిగించొద్దని డిమాండ్...**







చెన్నారావుపేట/ నవంబర్ 24: (జర్నలిస్ట్ వార్త).. చెన్నారావుపేట బస్టాండ్ సెంటర్లో ఉన్న స్వామి వివేకానందుడి విగ్రహాన్ని విశ్వహిందూ పరిషత్ వరంగల్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు చొల్లేటి జగదీశ్వర్, కార్యదర్శి వేల్పుల శ్రీధర్, సహ కార్యదర్శి ముసుకు రాజేందర్ లు ఆదివారం పరిశీలించారు. వివేకానందుడి విగ్రహ ప్రాంగణ పరిసరాలను వీహెచ్ పీ నేతలు శుభ్రం చేశారు. విగ్రహాన్ని కడిగి పూలమాలవేసి నివాళులర్పించారు. స్వామి వివేకానందుడి విగ్రహాన్ని తొలగించాలని చెన్నారావుపేటలోని పార్వతీ పరమేశ్వర రైస్ మిల్ యజమాని కొమురవెల్లి సాత్విక్ గుప్తా చేస్తున్న ప్రయత్నాలపై విశ్వహిందూ పరిషత్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి మాట్లాడుతూ యావత్ ప్రపంచానికి ఆదర్శప్రాయుడైన స్వామి వివేకానందుడి విగ్రహం చెన్నారావుపేటలో నెలకొల్పటం గర్వ కారణమని అన్నారు. నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారిపై రాకపోకలకు అంతరాయం కలగకుండా, ఆర్టీసీ బస్టాండు పక్కన ఉన్న వివేకానందుని విగ్రహాన్ని తొలగించాలనే ప్రయత్నం మానుకోవాలని హెచ్చరించారు. ఎవరైనా దుష్టశక్తులు విగ్రహాన్ని ముట్టుకునే ప్రయత్నం చేస్తే విశ్వహిందూ పరిషత్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. వివేకానందుడి విగ్రహాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత చెన్నారావుపేట ప్రజలపై ఉందని మల్యాల రవి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ చెవ్వ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు వరంగంటి సంతోష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ననుమాస కర్ణాకర్, కార్యదర్శులు దొంతి సంతోష్, తాళ్లపల్లి రమేష్, ముఖ్య సలహాదారులు ఈగ సత్యనారాయణ, హంస సాంబయ్య, గొడిశాల మల్లయ్య, కాలె రాములు, వనపర్తి మల్లయ్య, మండ రంజిత్, కొత్త ఉపేందర్, సిద్ధ ఉపేందర్, దొనికల వీర భాస్కర్, నాంపల్లి రాజు, తాడిపత్రి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# జల్లి జామై మజీద్ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే దొంతి సహకారం..



చెన్నారావుపేట /నవంబర్ 24 (జర్నలిస్ట్ వార్త ): చెన్నారావుపేట మండలం జల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ముస్లిమ్ సోదరులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాలు నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి స్వగృహంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ముస్లిమ్ సోదరుల విజ్ఞప్తి మేరకు జల్లి గ్రామంలో ఉన్న మజీద్ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయించారు. ఈ సందర్భంగా ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయించిన ఎమ్మెల్యే దొంతి కి ముస్లిం ప్రజలు గ్రామస్తులు, నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఉపాధ్యక్షులు యాకూబ్ పాషా ప్రధాన కార్యదర్శి ఆంకూస్ కోశాధికారి యాకూబ్ పాషా సహాయ కార్యదర్శి యాకూబ్ సభ్యులు ఇస్మాయిల్ నసీరోద్దిన్ సాహబెల్లి రఫీ విజేందర్ అంబాల రంజిత్ ఇరుకుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు..

చెన్నారావుపేట/ నవంబర్ 24 (జర్నలిస్ట్ వార్త):
చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామ మాజీ ఉప సర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు ప్రథమ కుమారుడు వంశీకృష్ణ - కావ్య ల వివాహ రిసెప్షన్ ఆదివారం నిర్వహించగా ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి,బ్లాక్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిండెంట్స్ సిద్దెన రమేష్,తప్పేట రమేష్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్,బ్లాక్ ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అమిరోద్దీన్,గ్రామ పార్టీ అధ్యక్షులు కంచ ప్రభాకర్,సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు,భోజెర్వు మాజీ ఉప సర్పంచ్ కుసుమ సతీష్,అమృతండా గ్రామ పార్టీ అధ్యక్షులు బోడ అబ్బులు,ధర్మతండా గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య శంకర్,కుండే భద్రయ్య,వార్డ్ మెంబెర్ మేడి సంతోష్,మండల రవి, అబ్బదాసి సధాకర్, కన్నం సందీప్,మండల యూత్ నాయకులు వినోద్,ఉప్పరి కొమురయ్య,బోడ రవి,భూక్య రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం...





చెన్నారావుపేట /నవంబర్ 24 (జర్నలిస్ట్ వార్త) : సీనియర్ సిటిజన్స్ (వృద్ధుల సంక్షేమ సంఘం) ఆధ్వర్యంలో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఆదివారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయం ప్రాంగణంలో సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానోత్సవం చేశారు. అనంతరం వృద్ధులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ సంఘం అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య, గౌరవాధ్యక్షులు వరంగంటి మల్లయ్య, కోశాధికారి వరంగంటి కుమారస్వామి, సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, తాళ్లపెల్లి నరసయ్య, సిద్ధ కుమారస్వామి, మేకల నరసయ్య, తాళ్లపెల్లి కొమ్మాలు, తిరుపతి రెడ్డి, గట్ల కృష్ణయ్య, అడుప సత్తయ్య, తోట ఆనందం, జర్నలిస్టులు,కుండె కర్ణాకర్ మహమ్మద్ అబ్దుల్ వహీద్, బోనగాల రమేష్, ఆకుల అశోక్, కాసుల రామ్మోహన్ చారి, పాలడుగుల దేవరాజు, ముత్యం రాజు, , అల్వాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు మాజీ ఎమ్మెల్యే కన్నుమూత..



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 24 (జర్నలిస్ట్ వార్త) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య(70) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతిపట్ల పలువురు రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు. కాగా, అబ్బయ్య ఉమ్మడి ఏపీలో బూర్గంపాడు నుంచి 1983లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. తర్వాత 1994, 2009లో ఇల్లందు ఎమ్మెల్యేగా పనిచేశారు. సీపీఐ నుంచి ఒకసారి..TDP నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు అబ్బయ్య.

# ఉగాది నాటికి వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి .....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు....**

**- అర్బన్ పార్క్ అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేయాలి...**

**-నగర పాలక సంస్థ ఆదాయం పెంచేందుకు ప్రయత్నించాలి...**

**-వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల....**



ఖమ్మం /నవంబర్- 24: (జర్నలిస్టు వార్త): ఉగాది నాటికి వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ 15 డివిజన్ లో పర్యటించి టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వెలుగుమట్ల అర్బన్ పార్కు రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెలుగుమట్ల అర్బన్ పార్కుకు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణం నాణ్యతతో ఉగాది నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, ఏజెన్సీలకు సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో వెలుగుమట్ల అర్బన్ పార్కు కు వచ్చి కొంత సమయం ప్రశాంతంగా గడిపే విధంగా దీనిని అభివృద్ధి చేయాలని, వెలుగుమట్ల అర్బన్ పార్క్ స్థలం ఎక్కడి వరకు ఉందో సర్వే చేసి ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని మంత్రి రెవెన్యూ అధికారులకు సూచించారు. ఖమ్మం నగర సమీప స్థలంలో మనకు అద్భుతమైన వెలుగుమట్ల అర్బన్ పార్క్ ఉండటం మన అదృష్టమని, ఖాళీ స్థలంలో అర్బన్ పార్క్ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, ప్రతిపాదనలు తయారుచేసి అందించాలని మంత్రి ఆదేశించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించి వారి నుంచి ఫీజులు వసూలు చేయాలని, మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చాలని మంత్రి తెలిపారు. నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా అమలు చేయాలని అన్నారు. హోర్డింగులు ద్వారా మరింత ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలోని పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి...

**-దళిత నిరుద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి...**



వర్ధన్నపేట/24నవంబర్(జర్నలిస్ట్ వార్త ): ఢిల్లీలోని పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పార్లమెంట్ గా నామకరణం చేయాలని అదేవిదంగా కరెన్సీ పై, జాతీయ జెండా పై అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని దళిత నిరుద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పార్లమెంట్ గా నామకరణం చేయాలని,కరెన్సీ,జాతీయ జెండా పై అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 15 న ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.అదేవిదంగా డిసెంబర్ 5 న దళిత నిరుద్యోగ సంఘం ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ నెల చివర నుండి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఉన్నందున ఆ సమావేశాల్లోనే చర్చించి బిల్లు ప్రవేశపెట్టి కేబినెట్ ఆమోదం తెలపాలని అన్నారు.పార్లమెంట్ ముందు 205 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద తమ నిరసన తెలపడం జరుగుతుందని అందులో భాగంగానే ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ బీసీ బిడ్డ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గిరిజన బిడ్డ, ఇద్దరు అంబేద్కర్ వారసులైన కూడా అత్యున్నత స్థానంలో ఉండి అంబేద్కర్ ను విస్మరించడం తీవ్ర ఆవేదనకు గురి చేస్తుందన్నారు.భారత రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ ను గౌరవించడం అందరి బాధ్యత అని అన్నారు.ఈ సమావేశంలో కంజర్ల సమ్మయ్య,గబ్బెట బాబు, మేడఆనందం,చిన్నపల్లి బాబు,మనోహర్,సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏబిసిడి వర్గీకరణను అడ్డుకుంటున్న ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి...

**-మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవిందర్.**



వర్ధన్నపేట/నవంబర్24(జర్నలిస్ట్ వార్త ): ఏబిసిడి వర్గీకరణను అడ్డుకుంటున్న ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చెయ్యాలని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవిందర్,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను నరసయ్య లు ప్రశ్నించారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ పై సుప్రీంకోర్టులో ఆగస్టు 1న తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తెలంగాణ రాష్ట్రంలో ఏబిసిడి వర్గీకరణ అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ నేపథ్యంలో కొంతమంది ఏబిసిడి వర్గీకరణను అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు రాష్ట్రవ్యాప్తంగా ఏబిసిడి వర్గీకరణ వ్యతిరేక ఉద్యమాన్ని చేపడుతూ మాల మాదిగల మధ్య చిచ్చులు పెడుతున్నారని అన్నారు. స్వయంగా అధికార కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేస్తామని ప్రకటించినప్పటికీ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు దాన్ని అడ్డుకోవాలని చూస్తున్నా మరి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వారిని హెచ్చరించకుండా సస్పెండ్ చేయకుండా ఉండడం అనేది విడ్డూరంగా ఉందన్నారు.అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని కాదని ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వారిని కనీసం కూడా హెచ్చరించకపోవడం ఆందోళనగా ఉందన్నారు.ఏది ఏమైనా ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉండాలని, రాష్ట్రంలో ఉన్న మాదిగ,మాదిగ ఉపకులాల ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు.కాదని మాలలు చేసే ఒత్తిడిలో మాదిగలకు అన్యాయం చేస్తే భవిష్యత్తులో మాదిగల చేతిలో వచ్చే స్థానిక ఎన్నికలతో పాటు అన్ని రకాలుగా కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నష్టపోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో మాస్ రాష్ట్ర నాయకులు జన్ను రాములు, టీఎంఆర్పిఎస్ నాయకులు మరుపట్ల అంజయ్య, మాస్ నాయకులు మారపల్లి ఎల్లయ్య,చంద్రమౌళి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి మామిండ్ల చంద్రయ్య,తూల్ల అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ సాయిబాబా ఆశయాలను కొనసాగించాలి.

## -వరంగల్ పశ్చిమ శఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి..



హన్మకొండ జిల్లా /నవంబర్ 24(జర్నలిస్ట్ వార్త ): ప్రొఫెసర్ సాయిబాబా ఆశయాలను కొనసాగించాలని వరంగల్ పశ్చిమ శఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ప్రజాస్వామిక, వామపక్ష, లౌకిక వాదుల ప్రజా సంఘాల ఐక్య వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ప్రొఫెసర్ సాయిబాబా సంస్మరణ సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం లో ఘంటా రాంరెడ్డి అధ్యక్షతన, డాక్టర్ ఎం. వెంగల్ రెడ్డి కార్యనిర్వాహక కార్యదర్శిగా వ్యవహరించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలికే పాలకులే ప్రొఫెసర్ సాయిబాబాను హత్య జేశారని , సాయిబాబా ఆశయాలను కొనసాగించినప్పుడే ఆయనకు అర్పించే నిజమైన నివాలని అన్నారు.

ప్రధాన వక్తగా విచ్చేసిన వీక్షణం ఎడిటర్ ఎన్ . వేణుగోపాల్ మాట్లాడుతూ సాయిబాబా జీవితమే పోరాట సందేశమని , అయన ఎప్పుడు విప్లవోద్యమ పక్షాన ఉండి పోరాటం జేసాడని , రేజర్వేషన్ల ఉద్యమంలో బహుజనల పక్షాన ఉండి చురుకుగా పాల్గొన్నాడు . ఖైదీల హక్కులకోసం పోరాటం జేసిన యోధుడు సాయిబాబా అని అన్నారు. నడువ లేని సాయిబాబా సమాజానికి నడక నేర్పాడని అన్నారు . రాజ్యం స్వభావం హింస అని మార్క్స్ అన్న మాట సాయిబాబా విషయంలో రుజువైందని వేణుగోపాల్ అన్నారు. ప్రొఫెసర్ కాత్యాయిని మాట్లాడుతూ 'పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది' అనిన కాళోజి మాటలు ప్రొఫెసర్ సాయిబాబాకు అక్షరాలా వర్తిస్తుందని అన్నారు. నిర్బంధం లో ఉండి స్వేచ్ఛను కలగన్నవాడు సాయిబాబా అని, ఆయన ఉద్యమ జీవితంలోనే అనేకమందిని కుడ గట్టాడని అన్నారు. సాయిబాబా కూతురు మంజీరా మాట్లాడుతూ నాన్న నాకు ఎప్పుడు ఉత్తరం రాసినా నాకు ధైర్యాన్ని ఇచ్చే వాడని, నేను నాన్నను కోల్పోలేదు అయన ఆలోచనలు నాలో ఉన్నాయి, మీలో ఉన్నాయని, రేపటి కోసం మనం పోరాటం చేయాలని మరో ప్రపంచం చూడాలని నాన్న అన్నారు.

సామాజిక విశ్లేషకులు రవి చందర్ మాట్లాడుతూ సాయిబాబా బాల్యాన్ని , విద్యాభ్యాసాన్ని , ఉద్యమ జీవితాన్ని వివరిస్తూ సాయిబాబా అనేక సంఘాలు ఏర్పర చారని, కాళ్ళు లేకున్నా భారత దేశమేకాదు ప్రపంచాన్నే తిరిగాడన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి, బోట్ల చక్రపాణి,సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు నున్న అప్పారావు, అరసం రాష్ట్ర అధ్యక్షులు పల్లేరు వీరస్వామి, లాల్ నీల్ మైత్రి వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ మార్క శంకర్ నారాయణ, భారత్ బచావో హనుమకొండ జిల్లా చైర్మన్ సిద్దోజు రామబ్రహ్మం, రమేష్ చంద్ర , శాంతి సంఘం నాయకులు రాణా సిద్దికీ, సమూహ మెట్టు రవీందర్, డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగా రెడ్డి, పౌరహక్కుల సంఘం వరంగల్ జిల్లా




అధ్యక్షులు రమేష్ చంద్ర, రైల్వే కార్మిక సంఘం నాయకులు యాదవ రెడ్డి, బిల్లా మహేందర్ తదితరులు ప్రసంగించారు.

ఈ సభలో రాజ్ మహమ్మద్, గంగాధర్ , దొమ్మాటి ప్రవీణ్ కుమార్, నన్నపురాజు రవీందర్, ఓం బ్రహ్మం , అలీం, కోడేం కుమారస్వామి, శంకర్ లింగం శ్రీమన్నారాయణ, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు. మా భూమి సంధ్య, జి.డి సారయ్య , రామంచ భారత్ పాడిన పాటలు సభికులను ఆకట్టుకున్నాయి. సాయిబాబా పై కవి శోభా రమేష్ రాసిన డాక్యుమెంటరీ పాటను సాయిబాబా కూతురు మంజీరా ఆవిష్కరించారు.

# పద్మశాలీలకు అన్ని రంగలో ప్రాధాన్యత కల్పించాలి....

## -కార్తీక మాస వన భోజనాలు కార్యక్రమంలో ఈగ మల్లేశం.







వరంగల్ /నవంబర్24(జర్నలిస్ట్ వార్త ): వరంగల్ మహానగరంలోని ఖిలా వరంగల్ గ్రౌండ్ లో ఆదివారం కార్తీక మాస వన భోజనాల కార్యక్రమం పద్మశాలీల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అఖిల భారత పద్మశాలీ సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కానీ,ప్రస్తుత ప్రభుత్వం కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత కులాల మీద రాజకీయాలు నడుస్తున్నటువంటి తీరు చూస్తే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పద్మశాలీలకు రావలసిన సంక్షేమ ఫలాలు అందించడం లేదని అన్నారు. అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాల్లన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే అనే పేరు మీద సర్వే జరుపుతున్నందున మీరంతా సమగ్ర సర్వేకు సహకరించి మీ కుటుంబంలో ఉన్నటువంటి సభ్యుల పేర్లు నమోదు చేస్తూ తప్పనిసరిగా పద్మశాలీలు అని విధిగా రాయాలని సూచించారు.ఏ కులానికైనా జనాభా ప్రాతిపదికన సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్న ఈ ప్రభుత్వాలు అత్యధిక జనాభా కలిగిన పద్మశాలీలు వెనుక పడటానికి కారణం మన జనాభాను మనం నిరూపించుకోకపోవడమేనని తెలిపారు.సమగ్ర సర్వేను ఉపయోగించుకొని తప్పనిసరిగా విధిగా పద్మశాలీ అని రాయాలని కోరారు.కొన్ని కులాలు కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పరిమితంగా ఉన్నాయి. కానీ భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో ఉన్న ఏకైక కులం పద్మశాలీ కులం అని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలీ కులస్తులకు ఈ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన తమకు అత్యధిక సీట్లు కేటాయించాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తమకు రావలసిన సంక్షేమ పథకాలకు కూడా సింహ భాగం కేటాయించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఎప్పుడు లేని విధంగా నేడు పద్మశాలీల సంఘటితాన్ని చూస్తే చాలా సంతోషంగా ఉందని, ఇదే స్పూర్తితో మునుముందుకు పోవాలని ఆశించారు.ముఖ్యంగా అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలిపారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను ఈగ మల్లేశం శాలువా కప్పి, మెమొంటో అందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్,హన్మకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం,ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ వడ్నాల నరేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంటాల రాజు, అర్బన్ అధ్యక్షులు కుసుమ సతీష్,జిల్లా యూత్ అధ్యక్షులు బేతి అశోక్ బాబు,జిల్లా నాయకులు రామ బాబురావు,మార్గం ఎల్లయ్య,డిఎన్ మూర్తి, చిప్ప వెంకటేశ్వర్లు,పాసికంటి రమేష్,పోతన వెంకటేశ్వర్లు,తుమ్మ రమేష్,సురేందర్, సూర్యనారాయణ,రాజు,వివిధ హొదాలలో ఉన్న పద్మశాలీలు,ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బూత్ సభ్యత్వ నమోదు లో ముందు వరుసలో ఉండాలి....

## -రాష్ట్ర లా అభివృద్ధి మోడీ నాయకత్వం లోనే సాధ్యం...

## -నియోజకవర్గ సభ్యత్వ సహ జిల్లా కార్యదర్శి జడ సతీష్.




పర్వతగిరి /నవంబర్ 24(జర్నలిస్ట్ వార్త ): బిజెపి కార్యకర్తలు బూత్ సభ్యత్వ నమోదు లో ముందు వరుసలో ఉండాలని బీ జే పీ నాయకులు జెడ సతీష్ అన్నారు. ఆదివారం పర్వతగిరి మండలా ముఖ్య నాయకులను కలిసి బూత్ సభ్యత్వ వెరిఫికేషన్, క్రియాశీల సభ్యత్వాలు, నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల ఎలక్షన్ గురించి చర్చించారు. రాబోయే ఎన్నికల్లో కమలం గుర్తు జెండా ఎగారావేయలాన్నారు. పేద ప్రజలకు అండగా నిలుస్తున్న పార్టీ బీ జే పీ పార్టీ అని గుర్తు చేశారు. దేశంలో మోడీ నాయకత్వం లో ప్రవేశపెడుతున్న పథకాలను గ్రామంలోని ప్రజలకు వివరించాలి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి చెండాలంటే మోడీ నాయకత్వం అవసరమన్నారు. ఈ కార్యక్రమం లో మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి నెక్కొండ గ్రామం బిజెపి కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు



హైదరాబాద్నవంబర్ 24 (జర్నలిస్ట్ వార్త): తెలుగు రాష్ట్రాల్లోని శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు కావడంతో భారీగా భక్తులు తరలి వచ్చారు. పుణ్యస్నానాలు ఆచరించిన మహిళలు కార్తీక దీపాలు వదిలారు. ముక్కంటిని దర్శించుకుని భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. దీంతో శైవక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో పవిత్ర కార్తీకమాసం ఆదివారం కావడంతో భక్తుల రద్దీ నెలకొంది. వేకువ జామున నుండే సుదూర ప్రాంతాలతో పాటు మహారాష్ట్ర, చత్తీస్ గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు కాళేశ్వరం చేరుకోని త్రివేణి సంగమ గోదావరి నదిలో కార్తీక పుణ్యస్నానాలు ఆచరించి, గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోదావరిలో దీపాలు వదిలారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి మారేడు దళాలు సమర్పించి , అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. శ్రీ శుభానంద దేవి ఆలయంలో మహిళలు కుంకుమార్చన పూజలు చేశారు. ఉసిరి చెట్టు వద్ద లక్ష ముగ్గు, దీపాలు వెలిగించి, ప్రదక్షణలు చేశారు.రాజన్నసిరిసిల్ల జిల్లా కార్తీక మాసం ఆదివారం సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. స్వామి అమ్మవారాల దర్శనానికి నాలుగు గంటల సమయం పడుతుంది. ఆలయం ముందు భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. నేడు, రేపు గర్భాలయంలో భక్తులచే నిర్వహించే ఆర్జిత సేవలను ఆలయ అధికారులు రద్దు చేశారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ క్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. కార్తీ క మాసంలో వారాంతపు సెలవులు కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో క్షేత్రానికి చేరుకుని తమ ఇష్టదైవాలను దర్శించుకున్నారు. శ్రీ సత్యనారా యణ స్వామివారి నిజాభిషేకం, అర్చన, నిత్య కల్యాణం, వ్రత పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పార్కింగ్ స్థలం వాహనాలతో నిం డిపోవడంతో పాటు క్షేత్రం చుట్టూ ఉన్న రింగ్ రోడ్డుపై కూడా వాహనాలు నిలిచిపోయాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దీపారా ధన, సత్యదేవుని వ్రత పూజల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదేశాల్లో భక్తుల రద్దీ నెలకొంది. కొండపై గర్భగుడిలోని పంచనారసిం హుడితో పాటు శివాలయంలో పర్వతవర్ధినితో పాటు రామలింగేశ్వర

# హనుమకొండలో భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి...

## -ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్.




హనుమకొండ /నవంబర్ 24(జర్నలిస్ట్ వార్త ): హనుమకొండలో నవంబర్ 30, డిసెంబర్ 1 తేదీలలో జరుగనున్న భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) తెలంగాణ రాష్ట్ర ద్వితీయ మహాసభ లను జయప్రదం చేయాలని ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ కోరారు. ఆదివారం ఐఏఎల్ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘ సమావేశం ఆహ్వాన సంఘం చైర్మన్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్ అధ్యక్షతన నక్కల గుట్టలోని హరిత హొటల్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ 1983 వ సంవత్సరంలో భారతదేశం గర్వించతగిన న్యాయమూర్తులు విఆర్ కృష్ణ అయ్యర్, జస్టిస్ పిఎన్ భగవతి, డిఏ దేశాయ్, జస్టిస్ సిఓ చిన్నపరెడ్డి, జస్టిస్ వెంకట రామ నరసయ్య, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు కేకే వేణుగోపాల్, పి శివశంకర్, పి పి రావు, జితేందర్ శర్మ, హరి స్వరూప్ వంటి యోధాను యోధులు ఈ దేశ రాజ్యాంగ మౌలిక లక్ష్యాల అమలు కోసం, న్యాయవ్యవస్థలో న్యాయవాదులు, లా విద్యార్థుల యొక్క మంచి భవిష్యత్తు సామాజిక న్యాయ లక్ష్యాలు వంటి కర్తవ్యాలతో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ను స్థాపించారని అన్నారు. నేడు దేశంలో, రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు, హత్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయని, న్యాయవాదులకు తగిన రక్షణ చట్టాలు లేవని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకొని రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ప్రజా సంక్షేమం కోసం ప్రజలకు చట్టాల, హక్కుల అమలుకై నిరంతరం కృషి చేస్తూ దేశ సామాజిక పురోగతికి దోహదపడు తున్న న్యాయవాదుల జీవితాలకు ఎలాంటి గ్యారంటీ లేదని, నిధుల కేటాయింపులు లేవని, ఏమైనా నామమాత్రంగా కొన్ని చర్యలు ఉన్నప్పటికీ జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్, హౌసింగ్ స్కీమ్, వృద్ధాప్యంలో ప్రవేశించిన సీనియర్ న్యాయవాదులకు సమగ్ర ఆరోగ్య పథకం, సంక్షేమ నిధి పెంపు వంటి చర్యలు ప్రభుత్వం తీసుకోవాలన్నారు. గ్రాడ్యుయేట్స్ టీచర్స్ కు ఉన్న మాదిరిగా శాసనమండలిలో న్యాయవాదులకు ప్రత్యేక నియోజకవర్గం ఏర్పాటు చేయాలి ఎస్సీ,ఎస్టీ, ఈబీసీ వర్గాలకు చెందిన జూనియర్ న్యాయవాదులు అందరికీ లైబ్రరీ, కంప్యూటర్ కోసం ఆర్థిక సహకారం అందించాలన్నారు. సెక్షన్ 35 భారతీయ నాగరిక సురక్ష సన్నిహిత 41 ఏ సి ఆర్ పి సి సవరణ ద్వారా ప్రజలకు మేలు జరగకపోగా మరింత నష్టం వాటిలిచున్నదని, కావున దీనిపై పార్లమెంటు పున సమీక్ష చేయవలసిన అవసరం ఉన్నదని, ఇలాంటి సమస్యలపై ఈ మహాసభల్లో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి భీమనాదం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ప్రేమ్ సాగర్ రావు, వలస సుధీర్, బిళ్ళ ప్రభాకర్, ట్రెజరర్ గంజి గణేష్, సహాయ కార్యదర్శి వలీ ఉల్లా ఖాద్రి, ప్రచార కమిటీ కోఆర్డినేటర్స్ కొత్తపల్లి చిరంజీవి, మెరుగు సుభాష్, కమిటీ సభ్యులు సత్యనారాయణ, దిలీప్, భాను కార్తీక్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.